నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12




కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్





రాజంపేట్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి తరలివచ్చిన జనం, నమస్కరిస్తున్న గంప గోవర్ధన్

వ్యవసాయాన్ని ఆగం జేసేందుకు కాంగ్రెస్ కుట్ర



# భస్మాసుర హస్తం

-లోపలి పేజీల్లో..

- రైతులు బాగుపడడాన్ని ఓర్చుకోలేక పోతున్న కాంగ్రెస్
- అందుకే రేవంత్ 'మూడు గంటల కరెంట్' పాట

## కాటేసే కాంగ్రెస్ కావాలా?
# కాపాడే కేసీఆర్ కావాలా?

- కర్ణాటకలో కాంగ్రెస్ ఊదరగొట్టిన ఐదు గ్యారంటీలు విఫలం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే నట్టేట ముంచుతారు..
- కేసీఆర్ అంటే నమ్మకం, విశ్వాసం
- అభివృద్ధి కావాలంటే కారుకే ఓటేయాలి
- ఎల్లారెడ్డి రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

**కాపాడే కేసీఆర్** కావాల్నా.. కాటేసే కాంగ్రెస్ కావాల్నా.. ప్రజలే ఆలోచించుకోవాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే అక్కడి ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. తెలంగాణ రైతులకు కరెంట్ కావాలా.. కష్టాల పాలు, మోసం చేసే కాంగ్రెస్ కావాలా ఆలోచించుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డి, లింగంపేటలో హరీశ్‌రావు శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటేయాలని విన్నవించారు.

– ఎల్లారెడ్డి/గాంధారి, నవంబర్ 24

12



లింగంపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే జాజాల సురేందర్

# గులాబీ రెపరెపలు

**ఉద్యమ గడ్డపై** గులాబీ జెండా సగర్వంగా రెపరెపలాడుతున్నది. బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతున్నది. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి కుటుంబం కేసీఆర్‌కే మద్దతు ప్రకటిస్తున్నది. అందుకు నిదర్శనమే భారీ చేరికలు. ఎన్నికల వేళ నిత్యం వేలాది మంది గులాబీ గూటికి చేరుతున్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను గెలిపించేందుకు సైనికులుగా మారి కదన రంగంలో దూసుకుపోతున్నారు. కారు జెట్ స్పీడ్ వేగానికి ప్రతిపక్ష నేతలు బేజారవుతున్నారు.



- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్
- కామారెడ్డిలో రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు
- గులాబీ గూటికి భారీగా చేరికలు
- కారు స్పీడ్‌కు ప్రతిపక్షాలు బేజారు

-లోపలిపేజీల్లో..

